ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బీఎస్ లత
- మల్లాపూర్ మండలం ముత్యంపేటలో ధాన్యం కొనుగోళ్లు పరిశీలన

కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

మల్లాపూర్, నవంబర్ 22: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. ముత్యంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తూకం వేసిన ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు లారీల్లో రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ వీర్‌సింగ్, డీటీసీఎస్ ఉమాపతి, ఏపీఎం దేవరాజ్, ఆర్ఐ సురేశ్, సీసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

వేదికపై పాలాస వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు, శాస్త్రవేత్తలు, తదితరులు

కథలాపూర్, నవంబర్ 22: వాతావరణానికి అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చాలని పాలాస వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకుడు శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో 'గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవం కార్యక్రమం' నిర్వహించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు రైతులతో చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా పాలాస వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసినట్లయితే రైతులకు లాభం వస్తుందన్నారు. యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మధుకర్, శ్రావణి, రాజేంద్రప్రసాద్, ఏవో యోగితా, ఏఈవోలు శేఖర్, హరీశ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ


మొక్కలకు నీళ్లు పడుతున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి, నవంబర్ 22: పట్టణంలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. పట్టణంలోని 63వ జాతీయ రహదారిపై డివైడర్ల మధ్యలో మొక్కలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పూల మొక్కలు, బార్డర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ మొక్కలకు నీళ్లు పట్టాలని, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. సంపూర్ణ పారిశుధ్యం, పచ్చదనంలో జిల్లాలో మెట్‌పల్లి మున్సిపాలిటీని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రత్నాకర్, విష్ణు, ముజీబ్, నిజాముద్దీన్, అశోక్, నరేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ధర్మపురి, నవంబర్ 22: గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 30న ధర్మపురిలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఉత్సవ సమితి రాష్ట్ర కో-కన్వీనర్ రాంసుధాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్తీక మాసం పురస్కరించుకొని నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పౌరాణికులు భరత్, జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, సంగి నర్సయ్య, కస్తూరి రాజన్న, లవన్‌కుమార్, లక్ష్మణ్, నరేశ్, సత్యనారాయణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: కస్తూర్బాలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్డీవో శ్రీనివాస్, అధికారులు

కస్తూర్బాల్లో అధికారుల తనిఖీ

కోరుట్ల/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/పెగడపల్లి, నవంబర్ 22: కోరుట్ల శివారులోని కస్తూర్బా బాలికల జూనియర్ కళాశాలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, తిను బండారాలు, బియ్యం, పప్పు, నూనెలు పరిశీలించారు. కళాశాలలో మౌళిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఉన్నారు. ఇబ్రహీంపట్నం కస్తూర్బాలో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ ప్రసాద్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కస్తూర్బాలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు తెలిపారు. మల్లాపూర్‌లోని కస్తూర్బాను ఆర్డీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఇక్కడ తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపీడీవో జగదీశ్, ఎస్ఓ శ్రీలత, సిబ్బంది తదితరులున్నారు. పెగడపల్లి కస్తూర్బాను తహసీల్దార్ రవీందర్ తనిఖీ చేశారు. ఆర్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

సూరమ్మ ప్రాజెక్టు వద్ద పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, నవంబర్ 22: వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కథలాపూర్ మండలం కలికోట గ్రామ శివారులో సూరమ్మ ప్రాజెక్టు వద్ద పనులను శుక్రవారం ఆయన పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకుంటామని, పనులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈఈ సంతు ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు కల్లెడ గంగాధర్, తొట్ల అంజయ్య, ఎండీ అజీమ్, పులి హరిప్రసాద్, వాకిటి రాజారెడ్డి, చిన్నారెడ్డి, మహేశ్, గంగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణకు కరాటే దోహదం

మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం, నవంబర్ 22: బాలికల ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని కరాటే శిక్షకుడు ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం విట్టంపేట జడ్పీ హెచ్ఎస్‌లో రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు మూడు నెలల పాటు నిర్వహించనున్న కరాటే శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం భూమాచారి, కరాటే మాస్టర్లు విశ్వతేజ, విశ్వంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, ఇబ్రహీంపట్నం మండలం కోమటికొండాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులను ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ ప్రారంభించారు. ఉపాధ్యాయులు మమత, మాధురి, శ్రీనివాస్, శ్యామేల్, త్రినాథ్, తదితరులున్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

రాయికల్, నవంబర్ 22: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ ఎండీ ఖయ్యూం సూచించారు. రాయికల్‌లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను శుక్రవారం సాయంత్రం ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి స్నాక్స్ తిని, టీ తాగారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గణేశ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

జగిత్యాల, నవంబర్ 22: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థి సంజన ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు మహబూబాబాద్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సంజనను పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా విద్యాధికారిగా రాము

రాము

జగిత్యాల, నవంబర్ 22: జగిత్యాల డీఈవో జగన్ మోహన్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డీఈవోగా రామును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

పేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

జగిత్యాల, నవంబర్ 22: పట్టణంలో పేద యువతి వొడ్నాల రచన వివాహానికి శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 10 వేల నగదు అందజేశారు. అలాగే, గీతా సిల్క్ హౌస్ అధినేత కస్తూరి శశిధర్ పెండ్లి చీర అందించారు. ఈ కార్యక్రమంలో ఆకుబత్తిని శ్రీనివాస్, యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు చిలుకమారి శ్రీనివాస్, అనుమల్ల శ్రీనివాస్, కోమాకుల సుదర్శన్, జోగ మల్లేశం, ఆడెపు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌లో తనిఖీలు

జగిత్యాల రూరల్, నవంబర్ 22: జగిత్యాల రూరల్ మండలం తిమ్మపూర్ శివారులోని మణికంఠేశ్వర ఫిలింగ్ స్టేషన్‌లో శుక్రవారం సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్‌లోని శాంపిల్స్ సేకరించారు. పెట్రోల్ బంక్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని, వినియోగదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, రాత్రి వేళల్లో బంక్‌లు తెరిచి ఉండాలని యజమానులకు సూచించారు. ఏసీఎస్‌వో నిత్యానంద, డీటీసీఎస్ వరప్రసాద్, సీఎస్ఐ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ

జగిత్యాల రూరల్, నవంబర్ 22: మండలంలోని వెల్దుర్తి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో సన్నరకాలు అమ్మిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం బోనస్ డబ్బులు జమ చేసినట్లు ఏపీఎం గంగాధర్ తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 928 క్వింటాళ్లు కొనుగోళ్లు చేయగా, 428 క్వింటాళ్లకు కనీస మద్దతు ధరతో పాటు రూ. 500 చొప్పున బోనస్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమ్య, సీసీ మరియా, రైతులు చిన్న గంగారాజం, మల్లయ్య, రెడ్డి, రాజం, మల్లయ్య, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

సారంగాపూర్, నవంబర్ 22: గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ జమీర్ సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి, పెంబట్ల, అర్పల్లి, రేచపల్లి, సారంగాపూర్, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం విపరాలు, తేమ శాతం పరిశీలించారు. తాలు, తప్ప లేకుండా ధాన్యం శుభ్రం చేయాలని, నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజేశ్, ఆయా కేంద్రాల నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ: ముగ్గురికి తీవ్రగాయాలు

మల్యాల(కొడిమ్యాల), నవంబర్ 22: మల్యాల మండలం కొండగట్టులో జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున రెండు లారీలు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్ఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా బాలుపాలెంకు చెందిన లారీ పత్తి లోడుతో గుజరాత్ వెళ్తున్నది. రాజస్థాన్ నుంచి మార్బుల్ లోడుతో లారీ కరీంనగర్ వెళ్తున్నది. మార్బుల్ లోడ్ లారీ డ్రైవర్ దేవీలాల్ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఎదురుగా వస్తున్న పత్తి లోడ్ లారీని ఢీకొట్టి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తాకింది. ఈ ఘటనలో పత్తి లోడ్ లారీ డ్రైవర్ శ్రీనివాస్‌రెడ్డి, క్లీనర్ వీరయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. దేవీలాల్ లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోగా పోలీసులు జేసీబీతో బయటకు తీశారు. ముగ్గురిని జగిత్యాల దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడా దుస్తుల పంపిణీ

మేడిపల్లి, నవంబర్ 22: హైదరాబాద్‌లో ఈనెల 23 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు శుక్రవారం బచ్‌పన్, ఏహెచ్‌పీఎస్ పాఠశాలల కరస్పాండెంట్ వెల్మ నవీన్‌రెడ్డి క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీరామ్‌నాయక్, పీడీలు రవీందర్, రమేశ్, లక్ష్మణ్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్స కోసం ఆర్థిక సాయం

కోరుట్ల/మారుతీనగర్, నవంబర్ 22: కోరుట్లకు చెందిన వీరమల్ల ప్రసాద్ మనవడు (18 నెలలు) బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మెట్‌పల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రాంబాబు స్పందించారు. చిన్నారి చికిత్స కోసం శుక్రవారం రూ. 20 వేల నగదు అందజేశారు. సంఘం నాయకులు ఉన్నారు.

టీజీపీఎస్సీ ఫలితాల్లో యువతి ప్రతిభ

కోరుట్ల, నవంబర్ 22: పట్టణానికి చెందిన చౌడారపు రాగ లహరి టీజీపీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ చూపింది. జూనియర్ లెక్చరర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 26వ ర్యాంక్ సాధించి, ఆంగ్ల అధ్యాపకురాలిగా ఎంపికైంది. రాగ లహరి తల్లిదండ్రులు హరిప్రసాద్, సరిత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

మేడిపల్లి, నవంబర్ 22: మేడిపల్లిలోని మహిళా సంఘ భవనంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క సతీశ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా చెప్యాల రాజేశ్, గౌరవాధ్యక్షుడిగా దోనిపాల శంకర్, అధికార ప్రతినిధిగా చిట్యాల రాజేందర్, ఉపాధ్యక్షుడిగా పోడేటి సామ్యూల్, ప్రధాన కార్యదర్శిగా మకిలి సురేశ్, సంయుక్త కార్యదర్శిగా దుమ్మ శ్రీనివాస్, ఎంఎస్పీ మండల ఇన్‌చార్జిగా అంతడుపుల విజయ్‌కుమార్, పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు బంగారు దీపక్, సభ్యులు పాలెపు రమేశ్, మకిలి ఆనంద్, దోనిపాల రాకేశ్, ఈదుల ప్రణయ్, పాలెపు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెల్గటూర్, నవంబర్ 22: ఎండపెల్లి మండలం కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల, నవంబర్ 22: పట్టణంలోని మాదాపూర్ కాలనీ ఏరియాలో విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపడుతున్నందు శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్యామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
BUSINESS OFFER
★సిబిల్ స్కోర్ పెంచబడును ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ సంప్రదించండి: పెద్దపల్లి సెల్: 9346756075
NTK-00000
CHANGE OF NAME
★I, Shatraboina Raju S/o.Bhoopathi (Old Name) H.No. 2-18/a/2, Kollamaddi, Srigadha, Gambhiraopet Mandal, Rajanna Sircilla Dist. My Name was Changed to SHATRABOINA RAJAIAH S/o. BHOOPATHI (New Name)
NTK-335463
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కొండగట్టు ఘాట్ రోడ్డుపై ప్రమాదం

మల్యాల(కొడిమ్యాల), నవంబర్ 22: మల్యాల మండలం కొండగట్టు ఘాట్ రోడ్డుపై శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ఆరుగురు కుటుంబసభ్యులు ట్రాలీ ఆటోలో కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చారు. స్వామి వారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం అయ్యారు. ఘాట్ రోడ్డుపై నుంచి ఆటోలో కిందికి దిగుతున్న క్రమంలో డగా బ్రేకులు పడకపోవడంతో పక్కనే ఉన్న రేలింగ్‌ను ఢీకొని లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జు నుజ్జు కావడంతో పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు జగిత్యాల దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ కృష్ణ తెలిపారు.

ఉద్యోగ విరమణ పొందిన ఈఈకి సన్మానం

మెట్‌పల్లి, నవంబర్ 22: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఎస్సారెస్పీ ఈఈ వెంకటేశ్వర్లును శుక్రవారం కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ఉపన్యాసకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు రాకేశ్, శ్రీనివాస్, విష్ణుకిశోర్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపన్యాసకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం తనిఖీ

మెట్‌పల్లి, నవంబర్ 22: పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, వంటకు ఉపయోగిస్తున్న బియ్యం, పప్పులు, ఇతరాత్ర సరుకులు, టాయిలెట్లు, గదులు, బెడ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. డీఈఈ నాగశ్వర్‌రావు, సంక్షేమాధికారి శ్రీలత, మున్సిపల్ సిబ్బంది ప్రవీణ్, ముజీబ్, విష్ణు తదితరులున్నారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

రుద్రశ్రీనివాస్

కోరుట్ల, నవంబర్ 22: పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శుక్రవారం నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ నియామకం పట్ల పద్మశాలీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

దుర్గాదేవీ ఆలయ వార్షికోత్సవం

కోరుట్ల రూరల్, నవంబర్ 22: సంగెంలోని దుర్గాదేవీ ఆలయ 5వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 22: కోమటికొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు గిరిజన సంప్రదాయ నృత్యాలు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, రాణి, నర్మద, జ్యోస్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

మల్లాపూర్, నవంబర్ 22: మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద సాంస్కృతిక కళాబృందం సభ్యులు ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, కళాబృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు రసీదు తీసుకోవాలి

మేడిపల్లి, నవంబర్ 22: రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని ఏవో షాహిద్ అలీ సూచించారు. భీమారం మండలం కమ్మరిపేట, గోవిందారం గ్రామాల్లో ఎరువులు, విత్తనాల దుకాణాల్లో శుక్రవారం ఆయన తనిఖీలు చేపట్టారు. ఈ-పాస్ యంత్రం ద్వారానే ఎరువులను అమ్మాలని ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన

ధర్మపురి/కోరుట్ల రూరల్, నవంబర్ 22: బుగ్గారం జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు కోరుట్ల మండలం కల్లూరు శివారులోని కస్తూర్బాలో 'మన ఊరు-మన బడి' పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ దిలీప్‌చంద్ర, జిల్లా సెక్రటేరియల్ అధికారి సత్యనారాయణ పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, తాగునీరు, మౌలిక వసతులు, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి, సుమలత, సీఆర్పీ పురుషోత్తం, సీఆర్పీ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ధర్మపురి రూరల్, నవంబర్ 22: మండలంలోని మగ్గిడిఎడపెల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు శ్రీవాణి, సౌమ్య రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్, పీడీ రాజేందర్ అభినందించారు.

కరాటే అసోసియేషన్ జిల్లా కార్యవర్గం

జగిత్యాల రూరల్, నవంబర్ 22: పట్టణంలో శుక్రవారం కియ్యో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్పోర్ట్స్ కరాటే డో అసోషియేషన్ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ సూచనతో కియ్యో స్టేట్ జనరల్ సెక్రటరీ మల్యాల రామస్వామి ఆదేశాల మేరకు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మర్రిపెల్లి లింగయ్య, ప్రెసిడెంట్‌గా పల్లెపు మొగిలి, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ మొయిస్, సామల ప్రవీణ్ కుమార్, ట్రెజరర్‌గా ఆరుముల్ల రమేశ్, సలహాదారుగా గమ్మం హరీశ్, కార్యనిర్వహణాధికారిగా యాటకర్ల నవీన్, వికాస్ రావు, నరేశ్ ఎన్నికయ్యారు.

సహకార బ్యాంక్‌లో డిపాజిట్లపై ఇంటింటా ప్రచారం

మారుతీనగర్, నవం